


**అధ్యక్షులు హెన్రీ బి. ఐరింగ్ చేత**
ప్రథమ అధ్యక్షత్వములో మొదటి సలహాదారుడు

# కుటుంబాలు మరియు ప్రార్థన

ఒకసారి, రాత్రియందు నేను మా తండ్రి యొక్క మంచం ప్రక్కన కూర్చొన్నప్పుడు, ఆయన తన బాల్యమును గూర్చి మాట్లాడాడు. కష్ట సమయాలలో తన తల్లిదండ్రుల యొక్క ప్రేమను గూర్చి మరియు తన పరలోక తండ్రి మరియు యేసు క్రీస్తు యొక్క ప్రేమను గూర్చి మాట్లాడాడు. ఆయన కాన్సరుచేత చనిపోబోతున్నాడని నాకు తెలుసు, అందుచేత ఆయన తన పరలోక తండ్రి కొరకు మరియు తన భూలోక తండ్రి పట్ల ప్రేమ మరియు దయగల భావనలను కలుపుట అది నాకు ఆశ్చర్యము కలిగించలేదు. ఆయన ప్రార్థన చేసినప్పుడు, తన మనస్సులో పరలోక తండ్రి యొక్క చిరునవ్వును తాను చూడగలిగినట్లు అనుకొన్నానని మా నాన్న తరచుగా చెప్పేవాడు.

అతడు దేవునితో మాట్లాడితే దేవుడు అతనికి ప్రేమయందు జవాబిస్తాడని మాదిరి ద్వారా అతని తల్లిదండ్రులు నేర్పించారు. చివరి వరకు అతడికి ఆ మాదిరి అవసరమైంది. బాధ తీవ్రమైనప్పుడు, ఉదయకాలము అతడు మంచము ప్రక్కన మోకరించియుండుటను మేము చూసేవారము. మంచము మీదకు వెళ్ళుటకు అతడు చాలా బలహీనంగా ఉన్నాడు. తాను ఎల్లప్పుడు మంచిగా ఉండటానికి ప్రయత్నించినప్పటికిని తాను ఎందుకంత బాధ భరించాల్సియున్నదని తన పరలోక తండ్రిని అడుగుతూ ప్రార్థిస్తున్నానని అతడు మాకు చెప్పాడు. దయగల జవాబు వచ్చిందని అతడు చెప్పాడు: "దేవునికి ధైర్యముగల కుమారులు అవసరము."

దేవుడు తనను ప్రేమిస్తున్నాడని, తనను ఆలకిస్తున్నాడని, మరియు తనను పైకెత్తుతాడని నమ్ముచూ, అతడు చివరి వరకు సైనికుడిగా ఉన్నాడు. ప్రేమ గల దేవుడు ప్రార్థన అంత దగ్గరగా ఉన్నాడని బాల్యములో తెలుసుకొనుటకు మరియు ఎన్నడూ మరచిపోకుండా ఉండుటకు అతడు దీవించబడ్డాడు.

అందుకే ప్రభువు తల్లిదండ్రులకు బోధించాడు, "వారు తమ పిల్లలకు ప్రార్థించుట, మరియు ప్రభువు యెదుట నీతిగా జీవించుటను కూడా బోధించాలి" (సి మరియు ని 68:28).

బాలునిగా జోసఫ్ స్మిత్ విశ్వాసమునందు ప్రార్థించుట వలన— మోర్మన్ గ్రంథము మరియు కుటుంబాలను బంధించగల సమస్త యాజకత్వపు తాళపు చెవులతో యేసు క్రీస్తు యొక్క సువార్త పునఃస్థాపించబడింది. అతడు ప్రేమగల మరియు విశ్వాసముగల కుటుంబములో ఆ విశ్వాసమును సంపాదించాడు.

ప్రథమ అధ్యక్షత్వము మరియు పన్నెండు మంది అపొస్తులుల కోరము నుండి "కుటుంబము:

ప్రపంచమునకు ఒక ప్రకటన” లో ఇరవై సంవత్సరాల క్రితం ప్రభువు కుటుంబాలకు ఈ సలహానిచ్చారు. విజయవంతమైన వివాహాలు మరియు కుటుంబాలు విశ్వాసము, ప్రార్థన, పశ్చాత్తాపము, క్షమాపణ, గౌరవము, ప్రేమ, కనికరము, పని, మరియు ఆరోగ్యకరమైన వినోద కార్యక్రమాలు గల సూత్రములపై స్థాపించబడి మరియు నిర్వహించబడును.”[1]

ప్రవక్త జోసఫ్ స్మిత్‌ను పెంచి పెద్ద చేసిన అతని కుటుంబమునకు మనము కృతజ్ఞతను అధికంగా ఋణపడియున్నారు. అతని కుటుంబము విశ్వాసము మరియు ప్రార్థన మార్గదర్శకంగా చూపుట మాత్రమే కాదు కాని పశ్చాత్తాపము, క్షమాపణ, గౌరవము, ప్రేమ, కనికరము, పని, మరియు ఆరోగ్యకరమైన వినోద కార్యక్రమాలందు కూడా చూపారు.

మీ తరువాత వచ్చు తరములు మీ కుటుంబములో ప్రార్థనకు మీ మాదిరి కొరకు మీరు ఆశీర్వాదించబడ్డారని మిమ్మల్ని పిలవవచ్చు. మీరు గొప్ప దేవుని సేవకునిగా పెంచి యుండకపోవచ్చు, కాని మీ ప్రార్థనలు మరియు విశ్వాసము యొక్క మీ మాదిరి ద్వారా ప్రభువైన యేసు క్రీస్తు మంచి మరియు ప్రేమగల శిష్యులుగా పెంచుటకు మీరు సహాయపడగలరు.

ప్రభువుకు సహాయపడుటకు మీరు చేయాలని ఎన్నుకొన్న సమస్తములో, ప్రార్థన ప్రధానమైనది. స్పష్టంగా సాధారణమైన జనులు ప్రార్థన చేసినప్పుడు, ఇతరులు తమ కన్నులను తెరచి అక్కడ ఎవరున్నారో చూచుటకు ప్రేరేపిస్తారు. మీరు అటువంటి వ్యక్తి కాగలరు.

కుటుంబ ప్రార్థనయందు మీతో మోకరించు వారికి దాని అర్థమేమిటో ఆలోచించుము. మీరు విశ్వాసమునందు దేవునితో మాట్లాడరని వారు భావించినప్పుడు, దేవునితో మాట్లాడుటకు వారి విశ్వాసము కూడ వృద్ధి చెందును. వారికి తెలుసని వచ్చిన దీవెనల కొరకు దేవునికి కృతజ్ఞతను తెలుపుటకు మీరు ప్రార్థించినప్పుడు, దేవుడు వారిని ప్రేమిస్తున్నాడని మరియు మీ ప్రార్థనలకు ఆయన జవాబిస్తాడని మరియు వారికి జవాబిస్తాడనే వారి విశ్వాసము వృద్ధి చెందును. సమయము తరువాత సమయము వ్యక్తిగత ప్రార్థనయందు మీరు ఆ అనుభవమును కలిగియున్నప్పుడు మాత్రమే కుటుంబ ప్రార్థనయందు అది జరుగును.

దేవునితో మాట్లాడిన తండ్రి మరియు తల్లి చేత నేనింకా దీవించబడ్డాను. కుటుంబాలందు ప్రార్థన యొక్క శక్తి యొక్క వారి మాదిరి వారి తరువాత వచ్చిన తరములను ఇంకా దీవిస్తున్నది.

నా తల్లిదండ్రుల యొక్క మాదిరి చేత మా పిల్లలు మరియు మనుమలు ప్రతీరోజు దీవించబడ్డారు. దేవుడు ప్రార్థనలు ఆలకించి జవాబిస్తాడనే విశ్వాసము వారికి అందచేయబడింది. మీ కుటుంబములో మీరు అటువంటి వారసత్వమును సృష్టించగలరు. మీరు చేస్తారని నేను ప్రార్థిస్తున్నాను.

**వివరణ**

1. “The Family: A Proclamation to the World,” *Liahona,* Nov. 2010, 129.

---

## కుటుంబముపై ప్రకటన యొక్క 20 వ వార్షికోత్సవమును జరుపుకొనుము

“కుటుంబము: ప్రపంచమునకు ఒక ప్రకటన” 1995, సెప్టెంబరు 23న మొదట సమర్పించబడినప్పుడు, కాలానుగుణమైనవిగా ఉన్నట్లుగా ఈరోజు ఆవిధంగా ఉన్నవి. ప్రకటన యొక్క 20వ వార్షికోత్సవమును జరుపుకొనుటకు మీరు బోధించు వ్యక్తులు లేక కుటుంబాలను ఆహ్వానించుటకు ఆలోచించుము:

1. వారి కొరకు ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగియున్న సూత్రములను వరసగా వ్రాయుము. (పైన సందేశములో ప్రార్థనతో దీనిని అధ్యక్షులు ఐరింగ్ ఎలా చేసారో చూడుము.)
2. నేడు మరియు భవిష్యత్తులో ప్రతీ సూత్రము ఎలా వారిని దీవించునో చర్చించుము.
3. వారి జీవితాలలోనికి ఆ సూత్రములను చేర్చుటకు మరియు ఇతరులతో వాటిని పంచుకొనుటకు ప్రత్యేక లక్ష్యములను ఉంచుట.

## యువత

# ప్రార్థన చేయుట

పరలోక తండ్రితో మీ బలమైన అనుబంధము చేత మీ కుటుంబము దీవించబడగలదని అధ్యక్షులు ఐరింగ్ బోధిస్తున్నారు. మీ ప్రార్థనలు మెరుగుపరచుకొనుట ద్వారా ఆయనతో మీ అనుబంధమును మీరు మెరుగుపరచుకొనగలరు! ఆవిధంగా ఎలా చేయాలో ఇక్కడ కొన్ని ఆలోచనలున్నాయి:

మీరు మీ ప్రార్థన ప్రారంభించకముందు, మీరేమి చెప్పాలని కోరుచున్నారో ఆలోచించుటకు కొన్ని క్షణాలు తీసుకొనుము. మీకు గల ప్రశ్నలు లేక మిమ్మల్ని ఇబ్బందిపెట్టే విషయాలను ఆలోచించుము—మీరు మరచిపోకుండులాగున వాటిని మీరు వ్రాయవచ్చు. రోజు యొక్క గొడవనుండి మీ మనస్సును నిర్మలముగా ఉంచుకొనుటకు కూడ ఈ సమయమును ఉపయోగించుము ఆవిధంగా మీరు పరిశుద్ధాత్మ యొక్క మృదువైన భావములపై దృష్టిసారించగలరు. మీరు ప్రార్థన చేసినప్పుడు, మీ మనస్సు దారితప్పిన యెడల, పరలోక తండ్రి వినుటను ఊహించుటకు ప్రయత్నించుము. నిర్ధిష్టమైనవి మాట్లాడుము. మరియు, ఆత్మ యొక్క ప్రేరేపణలు వినుటకు ప్రార్థన ముగింపులో కొన్ని నిముషాలు విడిచిపెట్టుము. మీ భావనలు మీ దినచర్య పుస్తకములో మీరు వ్రాయవచ్చు.

ప్రార్థన పని యొక్క రూపమని గుర్తుంచుకొనుము, కనుక దానికి అభ్యాసము అవసరమైనా లేక కష్టమైనదిగా కనబడినా చింతించకుము! ప్రార్థన చేయుటలో మీ ప్రయత్నము తరములను దీవించునట్లు దేవునితో సంబంధమును సృష్టించుటకు మీకు సహాయపడును.

## పిల్లలు

### ప్రార్థన జ్ఞాపిక

మీ కుటుంబముతో ప్రార్థించుట ముఖ్యమైనదని అధ్యక్షులు ఐరింగ్ బోధిస్తున్నారు. ప్రతీరోజు ప్రార్థించుట ద్వారా మీ కుటుంబమునకు మాదిరిగా మీరుండవచ్చు. ప్రతీరోజు కలిసి ప్రార్థించుటకు మీ కుటుంబమునకు మీరు గుర్తు చేయవచ్చు కూడా. అధ్యక్షులు ఐరింగ్ ద్వారా మరొక ప్రసంగమునుండి ఈ వ్యాఖ్యానమును గుర్తుంచుకొనుము: “పరలోక తండ్రి మీ ప్రార్థనలు ఆలకించును. ఆయన మిమ్మల్ని ప్రేమిస్తున్నాడు. ఆయన మీ పేరు ఎరిగియున్నాడు” (“Continuing Revelation,” *Liahona,* Nov. 2014, 73). ఒక కార్డుపై లేక ఒక కాగితపు ముక్కపై ఈ వ్యాఖ్యానమును వ్రాయుము మరియు మీ కుటుంబమంతా దానిని చూడగల చోట దానిని ఉంచుము. ఇవిధంగా పరలోక తండ్రి మీ నుండి వినుటకు కోరుచున్నారని మీరెల్లప్పుడు జ్ఞాపకముంచుకొనగలరు!

© 2015 by అన్ని హక్కులు కలిగియున్నవి. అమెరికాలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/15. అనువాద ఆమోదము: 6/15. Translation of *First Presidency Message, September* యొక్క అనువాదము. Telugu. 12589 421.

# యేసుక్రీస్తు యొక్క దైవిక లక్షణాలు: శక్తివంతమైన మరియు మహిమ నిండిన

ప్రార్థనాపూర్వకంగా ఈ విషయాలను అధ్యయనం చేయుము మరియు ఏది పంచుకోవాలో తెలుసుకొనుటకు కోరుము. రక్షకుని యొక్క జీవితము మరియు పాత్రలను గ్రహించుట ఆయనయందు మీ విశ్వాసమును ఎలా వృద్ధి చేయును మరియు దర్శించు బోధన ద్వారా మీరు కావలికాయువారిని దీవించును? *అధిక సమాచారము కొరకు reliefsociety.lds.org వెళ్ళండి.*

***రక్షకుని యొక్క దైవిక లక్షణాలను వివరించు దర్శించు బోధించు సందేశముల పరంపర యొక్క భాగమిది.***

యేసు క్రీస్తు "పరలోకము మరియు భూమియందు, సమస్త శక్తని పొందియున్నాడు, మరియు తండ్రి యొక్క మహిమ ఆయనతో ఉన్నది" (సి మరియు ని 93:17) అని లేఖనాలు మనకు బోధిస్తున్నాయి. ఈ శక్తి ద్వారా మన రక్షకుడు పరలోకములు మరియు భూమిని సృష్టించాడని, అద్భుతాలు చేసాడని, గెత్సేమనే మరియు కల్వరి యొక్క బాధను భరించగలిగాడని పన్నెండుమంది అపొస్తలుల కోరము యొక్క ఎల్డర్ ఎమ్. రస్సెల్ బల్లార్డ్ చెప్పారు.[1] దీనిని మనము గ్రహించగలిగినప్పుడు, క్రీస్తునందు మన విశ్వాసము వృద్ధి చెందును, మరియు మనము బలమైనవారము అవుతాము.

మనము దేవాలయ నిబంధనలు చేసి పాటించినప్పుడు, ప్రభువు మనల్ని తన శక్తితో దీవించును. ఉపశమన సమాజ ప్రధాన అధ్యక్షురాలు లిండా కె. బర్టన్ చెప్పారు: "నిబంధన పాటించుట బలపరచును, అధికారమిచ్చును, మరియు కాపాడును . . . . ఇటీవల నా ప్రియమైన క్రొత్త స్నేహితురాలిని నేను కలిసాను. ఆమె తన దేవాలయ ఎండోమెంట్‌ను పొందిన తరువాత, శోధనలు జయించుటకు శక్తితో బలపరచబడినట్లుగా తాను భావించానని ఆమె సాక్ష్యమిచ్చింది."[2]

నిబంధన శక్తిని గూర్చి నీఫై సాక్ష్యమిచ్చును: "నీఫైయను నేను, ప్రభువు యొక్క నిబంధన జనులపైన, దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల యొక్క శక్తి దిగి వచ్చుట చూచితిని, . . . మరియు గొప్ప మహిమలో పరిశుద్ధతను మరియు దేవుని యొక్క శక్తిని ఆయుధములుగా ధరించుకొనియుండిరి" (1నీఫై 14:14).

### అదనపు లేఖనాలు

యిర్మీయా 51:15; ప్రకటన 1:6; జేకబ్ 4:6–7; మోషైయ 3:17

### లేఖనములనుండి

మార్త మరియు మరియ కొరకు గొప్ప కనికరముతో నింపబడి, యేసు క్రీస్తు తాను పొందిన దేవుని యొక్క శక్తి ద్వారా వారి సహోదరుడైన లాజరును మరణమునుండి లేపెను.

లాజరు నాలుగు రోజులు సమాధిలో ఉన్న తరువాత యేసు మార్త మరియు మరియ ఇంటికి వచ్చాడు. వారు లాజరు యొక్క సమాధి వద్దకు వెళ్ళారు, మరియు ద్వారము వద్ద మూయబడిన రాయిని తీసివేయమని యేసు ఆజ్ఞాపించాడు. యేసు మార్తతో అన్నాడు, "నీవు నమ్మిన యెడల, నీవు దేవుని మహిమను చూతువని నేను నీతో చెప్పలేదా?" తరువాత ఆయన తండ్రియైన దేవునికి ప్రార్థన చేసెను మరియు "లాజరూ, బయటికి రమ్మని బిగ్గరగా చెప్పగా,

"చనిపోయిన వాడు, కాళ్లు చేతులు ప్రేత వస్త్రములతో కట్టబడిన వాడై వెలుపలికి వచ్చెను." యోహాను 11:1–45 చూడుము.) మనల్ని విమోచించుటకు మరియు అధికారమిచ్చుటకు రక్షకుడు తన శక్తిని ఉపయోగించును. ఆయన శక్తి మరియు మహిమతో నిండియున్నాడని మనము గుర్తుంచుకొన్నప్పుడు ఆయనయందు మన విశ్వాసము వృద్ధి చెందును.

### వివరణలు

1. See M. Russell Ballard, "This Is My Work and My Glory," *Liahona,* May 2013, 18.
2. Linda K. Burton, "The Power, Joy, and Love of Covenant Keeping," *Liahona,* Nov. 2013, 111.

## దీనిని ఆలోచించుము

దేవుని యొక్క శక్తి మనల్ని శక్తి మరియు మహిమతో ఏవిధంగా ధరింపచేయును?

© 2015 by అన్ని హక్కులు కలిగియున్నవి. అమెరికాలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/15. అనువాద ఆమోదము: 6/15. Translation of *Visiting Teaching Message, September 2015* యొక్క అనువాదము, Telugu. 12589 421.